

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com



ఎన్నికల పండగ.. ఉపాధి దండిగా

- ఎన్నికల వేళ పలు రంగాల వారికి ఉపాధి
- కొత్త హంగులతో ప్రచార రథాలు
- తక్కువ సమయంలో ఎక్కువ ప్రచారానికి ఏర్పాట్లు
- ఖర్చుకు వెనుకాడని ప్రధాన పార్టీల అభ్యర్థులు

4లో...



ఎలక్షన్‌పై ఉన్న దృష్టి.. ధాన్యం కొనుగోలుపై లేదు

- నాడు రోడ్డు ఎక్కిన రైతులు..
- నేడు దళారులను ఆశ్రయిస్తున్నా వైనం
- పట్టించుకోని అధికారులు

5లో...



హమాలీల పొట్ట కొడుతున్న పొరండ్ల సొసైటీ చైర్మన్

సీపీఐ(ఎం) మానకొండూరు జోన్ కార్యదర్శి సుంకరి సంపత్

8లో...



45 నామినేషన్ల తిరస్కరణ

- ప్రతిపాదకుల వివరాల్లో తప్పులు
- అత్యధికంగా హుజురాబాద్‌లో 8, ధర్మపురి, సిరిసిల్లలో సున్నా
- రేపటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ

నవతెలంగాణ - కరీంనగర్ డెస్క్

అసెంబ్లీ ఎన్నికల్లో మరో ఘట్టం ముగిసింది. ఈ నెల 3 నుంచి 10వరకు నామినేషన్ల స్వీకరించారు. అనంతరం రెండు రోజులు అధికారులు నామినేషనల పరిశీలన చేపట్టారు. ఇందులో వివరాలు సరిగ్గా లేని, సరైన పత్రాలు సమర్పించి పలువురి నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించినట్టు సోమవారం తెలిపారు. ఆయా నియోజకవర్గాల ఎన్నికల కార్యాలయాల్లో స్వతంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఫామ్ ఏ, ఫామ్ బి, ఫామ్ 26 డిపాజిట్, బ్యాంక్ అకౌంట్, ఫోటో కాపీ, ఇతర అంశాలపై వివరణ ఇస్తూ నామినేషన్ దరఖాస్తు ఆమోదం, తిరస్కరణ తీరును అభ్యర్థులకు ప్రత్యక్షంగా తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాల్లో 45 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

జగిత్యాల జిల్లాలలో 3 నియోజకవర్గాల్లో అత్యధికంగా కోరుట్ల నియోజకవర్గంలో ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యారు. జగిత్యాల నియోజకవర్గంలో రెండు, ధర్మపురిలో ఒకటి కూడా తిరస్కరణకు గురికాలేదు. జిల్లాలో మొత్తం 64 అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఏడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఉపసంహరణకు రేపటి వరకు గడువు ఉంది. మూడు నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్లు 64 మంది మొత్తం 129 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన మూడు నియోజకవర్గ ఆర్ఓ కేంద్రాల్లో చేశారు. ఈనెల 15 తేదీ వరకు నామినేషన్ల ఉపసంవరణకు గడువు ఉంది.

మూడు నియోజకవర్గాల్లో 7 నామినేషన్లను తిరస్కరించారు. అధికంగా కోరుట్ల నియోజకవర్గంలో 5, జగిత్యాల రెండు మాత్రమే నామినేషన్ తిరస్కరణకు

మిగతా 2లో...

జిల్లాలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘున

కాంగ్రెస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

మిగతా 2 లో...

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జిల్లాలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో నర్సింగాపూర్ గ్రామస్తులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకానికి అనుమతులు ఇచ్చిన అధికారులను తక్షణమే విధుల్లో నుండి తొలగించి, విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎన్నికల కమిషన్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తుంటే జిల్లాలో యథేచ్ఛగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరుగుతోందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ తవ్వకాలకు అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని, అసలు జిల్లాలలో అధికార యంత్రాంగం ఉందా అని ప్రశ్నించారు. జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ముశం రమేష్

అగ్ని ప్రమాదంపై బాధ్యులను సస్పెండ్ చేయాలి

సీపీఎం సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ముశం రమేష్ డిమాండ్

నవతెలంగాణ-సిరిసిల్ల

సిరిసిల్ల విద్యుత్ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు దగ్ధమయ్యాయని అన్నారు. దీపావళి పండుగ రోజు బాణాసంచా పేల్చడంతోనే ప్రమాదం జరిగిందని చైర్మన్, అధికారులు తెలియ చేస్తున్నారు. కానీ సెస్ చైర్మన్ లేకుండానే పూజలు చేసి బాణా సంచా పేల్చే అధికారం సిబ్బంది రాజేందర్‌కు ఎవరు ఇచ్చారని అన్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాలన్నారు. వెంటనే మంత్రి కేటీఆర్ పోలీస్ లతో సమగ్రమైన దర్యాప్తు చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోడం రమణ , నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , నక్క దేవదాస్ , సబ్బం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గంభీర్‌పూర్‌లో ఎంపీపీ ప్రచారం


మాట్లాడుతున్న ఎంపీపీ జవ్వాజీ రేవతి

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్ ప్రజలకు వివరించారు. ఆమె వెంట సర్పంచ్ పోతు సింధుజ శేఖర్, ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు బాబా శంకర్ నాయకులు ఉన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

మాతృ సేవ కమిటీ సభ్యులు కోట శివకుమార్

నవతెలంగాణ-కోరుట్ల

నేటి బాలలే రేపటి పౌరులు అని మాతృసేవ సమితి కమిటీ సభ్యులు కోట శివకుమార్ అన్నారు. బాలల దినోత్సవం ఘనంగా పిల్లలతో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆవాస కమిటీ సభ్యులు కొండ్ర రాజ్‌కుమార్, ఓటారికారి శ్రీనివాస్, నీలగిరి విజయలక్ష్మి, ఆవాసం పౌండర్ కట్కం రంజిత్, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- మేడిపల్లి



కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో మొత్కరావుపేట గ్రామ సర్పంచ్ తుంపేట లక్ష్మీనరసయ్య, వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. అలాగే వీరభద్ర స్వామిగుడి చైర్మన్ భగవంతరావు, ఒడ్యాడ్ మాజీ గంగాధర్, ఒడ్యాడ్ లక్ష్మి నరసింహ స్వామిగుడి చైర్మన్ రాజేశం, మాజీ ఎంపీటీసీ శంకర్, కాంగ్రెస్‌లో చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఊరుమట్ల లక్ష్మణ్, జంగంపల్లి విజయ్, జిల్లా బీసీ నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ - మానకొండూర్

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొండపల్కల గ్రామంలో జరిగింది. స్థానిక సీఐ మదాసు రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన శ్రీరాముల మోహన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స తీసుకున్న ఆరోగ్యం మెరుగు పడక జీవితంపై విరక్తి చెంది ఆదివారం తన ఇంట్లో ఉన్న ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

ఏడుగురి నామినేషన్లు తిరస్కరణ

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 38 అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ఏడు తిరస్కరణకు గురయ్యాయి. నామినేషన్ ఫాంల భర్తీలో చోటు చేసుకున్న తప్పులమూలంగా వీటిని తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి కె.మహేశ్వర్ తెలిపారు. తిరస్కరణకు గురైన అభ్యర్థుల జాబితాలో.. పురుమళ్ల లలిత-భారత జాతీయ కాంగ్రెస్, కాకులమర్రి వరుణ్ కుమార్- యుగ తులసి పార్టీ, నగునూరి రాజేందర్- అలియన్స్ ఆఫ్ డెమొక్రాటిక్ రీఫార్మ్స్ పార్టీ, శ్రీరాముల వెంకటేశ్వర్లు- జన శంఖారావం పార్టీ, సామల పెళ్లి లక్ష్మీ- ఆదాబ్ పార్టీ, మామిడాల సందీప్- ఇండిపెండెంట్, గోరిశెట్టి సురేష్- ఇండిపెండెంట్ ఉన్నారు.

45 నామినేషన్ల తిరస్కరణ

మొదటిపేజీ తరువాయి

గురయ్యాయి. జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో వివరాలు సరిగా లేని నామినేషన్లను తిరస్కరించారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు ప్రతిపాదకుల వివరాల్లో తప్పులు, సంతకాలు చేయడంలో కొందరు మాత్రమే ఉండడంతో నామినేషన్లను తిరస్కరించారు.

సిరిసిల్ల జిల్లాలో..

సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందరి అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 20 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వేములవాడలో స్వతంత్ర అభ్యర్థి రవీందర్‌రెడ్డి, రిజిస్టర్డ్ విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గుగులోతు రవి నామి నేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 15వరకు ఉన్నట్లు తెలిపారు.

పెద్దపల్లి జిల్లాలో ..

పెద్దపల్లి నియోజకవర్గంలో 30 నామినేషన్లు వేయగా 5 నామినేషన్లు తిరస్కరించారు. రామగుండం నియోజకవర్గంలో మొత్తం 31 అభ్యర్థులకు గాను 51 నామినేషన్ దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో దరఖాస్తుల స్క్రూటినీ అనంతరం మొత్తం 31 అభ్యర్థులకు గాను, ఐదు తిరస్కరణకు గురయ్యాయి.

మంథని నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులకు గాను 40 నామినేషన్లు దాఖలు చేయగా 4 నామినేషన్లు తిరస్కరించారు. అందులో పుట్ట శైలజ, చల్ల సుజాత, చందుపట్ల రామిరెడ్డి, రొడ్డ వంశీకృష్ణ నామినేషన్లను అధికారులు తిరస్కరించారు.

కరీంనగర్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో 23 నామినేషన్లు తిరస్కరించారు. ఇందులో కరీంనగర్, మానకొండూర్‌లో 7చొప్పున, హుజూరాబాద్‌లో 8, చొప్పదండిలో ఒక నామినేషన్ తిరస్కరించినట్టు ఆర్‌ఓలు తెలిపారు.

గ్రామ పంచాయతీకి గులాబీ రంగు

నవతెలంగాణ-రాయికల్

డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల నుంచి గ్రామ పంచాయతీల వరకు గులాబీ రంగు అద్దుతున్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని సింగర్ రావుపేట గ్రామ పంచాయితీ కార్యాలయానికి గులాబీ రంగు వేయడంపై మండలంలో సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది. నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు సుప్రీం కోర్టు గైడ్ లైన్స్‌కు విరుద్ధమని పలువురు పేర్కొంటు న్నారు. ఎన్నికల సమయంలో గ్రామ పంచాయితీకి వేసిన గులాబీ రంగు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వివరాలు ఎందుకు చెప్పాలి: స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి

సింగర్‌రావుపేట నూతన గ్రామ పంచాయతీ



నిర్మాణానికి వచ్చిన నిధులను గురించి పంచాయతీ కార్యదర్శి స్వర్ణను వివరణ కోరగా ఆ వివరాలు మీకు ఎందుకు చెప్పాలన్నారు.పంచాయితీ భవనానికి గులాబీ రంగు వేయడానికి గల కారణం ఏమిటని నవ తెలంగాణ విలేకరి ప్రశ్నించగా అది మేము వేయించలేదు. సర్పంచ్‌ని అడగండని ఫోన్ సంభాషణ ముగించారు.

సార్ చెప్పిండని వేయించాం: ప్రసాద్, ఏఈ పంచాయతీ రాజ్ శాఖ

గ్రామ పంచాయతీకి గులాబీ రంగు విషయంపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రసాద్‌ను వివరణ కోరగా.. డబల్ బెడ్ రూమ్‌లకు కూడా అదే కలర్ ఉంది. పంచాయతీరాజ్ శాఖ డీఈ గులాబీ రంగు వేయించామన్నారని తెలిపారు.

జిల్లాలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

మొదటిపేజీ తరువాయి

శివారులోని సర్వే నంబర్ 437 లో గల ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలకు చాంద్ పాషా అనే వ్యక్తి అక్టోబర్ 21న దరఖాస్తు చేసుకోగా నవంబర్ 7న మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని అట్టి అధికారులను విధుల నుండి తొలగించి విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీకి మట్టి అవసరం అయితే మున్సిపాలిటీ అధికారులు అంచనా రూపొందించి మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కానీ మున్సిపాలిటీ నుంచి ఏ విధమైన అంచనా, బడ్జెట్ ఆమోదం లేకుండా అసలు మున్సిపాలిటీకి సంబంధం లేకుండా చేసిన దరఖాస్తుకు అధికారులు అనుమతులు ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అనుమతులు మంజూరు చేసిన అధికారులతో పాటు నర్సింగాపూర్ పంచాయతీ కార్యదర్శిని తక్షణమే విధుల్లో నుండి తొలగించి విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

గుల్లలకోటలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -ఎండపల్లి

ఇంటింటికీ ఈశ్వరన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గుల్లకోటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వనం రమణయ్య, యువత అధ్యక్షుడు బుర్ర సాయి, పొన్నం తిరుపతి, బిసగోని శ్రీనివాస్, సాన మారుతి, చుంచు మల్లేశం, జల్లెళ్ల కనకయ్య, భూసారపు రమేష్, బైరి రాజేశం, దాసరి భీమయ్య



పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీసీ సెల్ కమిటీ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ -ఎండపల్లి

మండలంలోని ముంజంపల్లి గ్రామంలో బీసీ సెల్ అధ్యక్షుడు చింతల తిరుపతి, పార్టీ కన్వీనర్ మదాసు సత్తన్న, కోర్డినేటర్ జాని అధ్యక్షతన బీసీ సెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బైరం తిరుపతి,రైతు ఉపాధ్యక్షులు బైరం రాజిరెడ్డి,కో ఆప్షన్ పొనగంటి రాజమల్లు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుచ్చిలింగం,మాజీ ఎంపీటీసీ పందిల్ల రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల పట్టణంతో పాటు గ్రామాల్లో దీపావళి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి కుటుంబ సభ్యులు పటాసులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ -మెట్‌పల్లి

కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖుతుబోద్దీన్ పాష, బర్ల అర్జున్ నల్ల మహేష్, జెట్టి మారుతి, పత్రి విజయ్ తాండ్ర రక్షిత్, దివిటీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై ఇంటింటికీ ప్రచారం


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీల కార్డులను ప్రజలకు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య జెట్టి లక్ష్మణ్, ఎర్రోళ్ల హన్మాండ్లు పాల్గొన్నారు.

కాలుష్య నివారణపై సీనియర్ సిటిజేన్స్ అవగాహన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో దీపావళి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్యం నివారణ అంశాలపై అసోసియేషన్ ముద్రించిన అవగాహన పత్రికలను టాస్కా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంతరెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కార్య నిర్వాహక కార్యదర్శులు పి.అశోక్‌రావు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కరీంనగర్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రకటనలకు ఈసీ అనుమతివ్వాలి

- యాడ్స్ రద్దు వెనుక బీఆర్ఎస్ కుట్ర

- టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు

నవతెలంగాణ - కరీంనగర్ : ఓడిపోతామనే భయంతోనే బీఆర్ఎస్ ఈసీపై ఒత్తిడి తీసుకవచ్చి కాంగ్రెస్ ప్రకటనలను రద్దు చేయాంచారని టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు ఆరోపించారు. సోమవారం నగరంలోని డీసీసీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ యాడ్స్‌తో బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందనే భయంతోనే గులాబీ నేతలు కుట్రలకు తెర తీశారన్నారు. తొలగించిన కాంగ్రెస్ యాడ్‌కు అనుమతి ఇవ్వాలని ఈసీని కోరారు. అనంతరం వక్ఫ్ బోర్డు చైర్మన్ సమద్ నవాబ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మంత్రి మహ్మద్ అలీ నిన్న కరీంనగర్ కు వచ్చి మైనార్టీ ఓట్లు బీఆర్ఎస్‌కు వేయాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మైనార్టీలకు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు డిక్లరేషన్ చేసిందని మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తారన్నారు. సమావేశంలో నాయకులు మహ్మద్ తాజుద్దీన్, అబ్దుల్ రహమాన్, గడ్డం శ్రీనివాస్, లింగంపల్లి బాబు, కుర్ర పోషయ్య, సిరిపురం నాగప్రసాద్, కామరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో రామకృష్ణ కాలనీ గ్రామస్తుల చేరిక



కవ్వంపల్లి సత్యనారాయణను సన్మానిస్తున్న పొలం మల్లేష్ యాదవ్

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన మిత్ర రియల్ ఎస్టేట్ అధినేత పోలం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన దుర్శేటి రాజు, శ్రీధర్, తెలుకుంట రాము, కిన్నెర విష్ణు, గంధం రాజు, వినుకొండ బాలస్వామి ,ఇనుకొండ లక్ష్మణ్, భూతం నరేష్, కిన్నెర అక్షయ్, కిన్నెర రాకేష్, కిన్నెర ముఖేష్, గంధం రాజు, నామాల సంపత్ లతోపాటు పర్లపల్లి, ఇందిరానగర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులకు మానకొండూరు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పోలం మల్లేష్ యాదవ్ గజమాలతో కవ్వంపల్లి సత్యనారాయణను ఘనంగా సత్కరించారు.

వైభవంగా దీపావళి వేడుకలు



నవతెలంగాణ - కరీంనగర్ : దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రపంచంలోనే కనివినీ ఎరుగని రీతిలో కరీంనగర్ కార్ఖానగడ్డలోని దళితుల శ్మశాన వాటికలో వేడుకలు జరిగాయి. ఇక్కడ ప్రజలు చనిపోయిన తమ పెద్దలను స్మరించుకుని, పండుగకి రెండు రోజుల ముందు నుంచి సమాధులను శుభ్రం చేసి సున్నాలు వేస్తారు. ఇక పండుగ రోజు సాయంత్రం చీకటి పడ్డాకా సకుటుంబంగా శ్మశాన వాటిక దగ్గరికి చేరుకొని సమాధిని పువ్వులతో అలంకరించి, దీపాలు వెలిగించి, తమ నుంచి దూరమైన వాళ్లకు నచ్చిన పిండి వంటలు, తీపి వంటలు, పండ్లు సమాధి దగ్గర సమర్పించి ఆ తర్వాత టపాసులు పేల్చుతారు. 40-50 సంవత్సరాల నుంచి ఇక్కడి దళితులు ఆచరిస్తున్నారని కార్ఖానగడ్డలోని స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలతచంద్రశేఖర్ తెలిపారు.

హుజురాబాద్‌లో 8 మంది నామినేషన్ల తిరస్కరణ



నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో నామినేషన్ల స్క్రూటిని నిర్వహించారు. పరిశీలనలో 8 మంది నామినేషన్లను వివిధ కారణాలవల్ల తిరస్కరించినట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు తెలిపారు. తిరస్కరించిన నామినేషన్లలో ఈటల జమున -బీజేపీ, చందా రాకేష్ -స్వతంత్ర, కాశెట్టి కుమార్ - యుగ తులసి పార్టీ, కలవేనా అశోక్ - భారతీయ స్వదేశ్ కాంగ్రెస్, అబ్బు సృజన - యుగ తులసి పార్టీ, సుకాసి అనిల్ - స్వతంత్ర, మరపల్లి స్వామి - స్వతంత్ర, వంతడుపుల బాబు - జై స్వరాజ్ పార్టీ ఉన్నాయని ఆయన తెలిపారు.

తియ్యగా తినేస్తుంది..

ముందే గ్రహిస్తే షుగర్‌కు దూరంగా ఉండచ్చు

నేడు ప్రపంచ డయాబెటీస్ నివారణ దినం

నవతెలంగాణ - కరీంనగర్

షుగర్.. ఆ పేరు వింటేనే నవీన సమాజం ఉలిక్కిపడుతోంది. పేరులో తీపిదనం ఉండి మొత్తం బతుకునే చేదుమయం చేసే షుగర్ మాత్రం యావత్ ప్రపంచాన్ని గజగజ వణికిస్తోంది. ఒక్కసారి వచ్చిందంటే ఒంట్లో తిష్ట వేస్తుంది. దీన్ని నియంత్రించుకోవడం మినహా మరో మార్గం లేదని వైద్యులు చెబుతున్నారు. నేడు నవంబర్ 14న ప్రపంచ మధుమేహ నివారణ దినం సందర్భంగా కథనం..

అదుపులో ఉంచుకోవాలి..

దేశంలో 8కోట్ల మంది డయాబెటీస్ బారిన పడ్డారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల రికార్డుల ప్రకారమే 33వేలా 431మంది మధుమేహ బారిన పడినట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో లక్ష మందికిపైగా ఉంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రీ డయాబెటిస్ దశలో ఉన్న వారు నగర జనాభాలో సుమారు పదిశాతం ఉన్నట్టు వైద్యులు అంచనా వేస్తున్నారు. వీరు మరో ఐదేళ్లలో షుగర్ రోగుల జాబితాలో చేరిపోయే అవకాశం ఉందంటున్నారు. 30ఏళ్ల పైబడిన వారిలో 14శాతం డయాబెటిక్ ఉంది.

మధుమేహం రకాలు

మధుమేహం రెండు రకాలుగా ఉంటుంది. చిన్న పిల్లల్లో టైప్ 1 డయాబెటీస్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఇన్సులిన్ సూది తప్పనిసరి ఇవ్వాల్సి వస్తుంది. టైప్2 డయాబెటీస్ సాధారణంగా లావుగా ఉన్నవారికి 45 ఏండ్లు పైబడిన వారికి ఎక్కువగా వస్తుంది. బరువు నియంత్రణలో ఉంచుకుంటే టైప్ 2 బారిన పడకుండా ఉండవచ్చు. గర్భిణుల్లో వచ్చే మధుమేహం వల్ల తల్లికి, బిడ్డకు ప్రమాదం. డెలివరీ తర్వాత తగ్గుతుంది గాని, 30శాతం మందికి 10ఏండ్ల తరువాత పూర్తి స్థాయి మధుమేహం వచ్చే అవకాశం ఉంది. పుట్టిన బిడ్డకు కూడా భవిష్యత్తులో మధుమేహం వచ్చే అవకాశం ఉంది.

ఏడాదికి రూ.పదివేల పైమాటే..

ఈ వ్యాధి బారిన పడిన వారికి మందులు, రక్తపరీక్షలు, ఇన్సులిన్, వైద్యుడి ఫీజు తదితరాల కోసం ప్రతి నెల కనీసం రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు ఖర్చువుతుంది. ఏటా కనీసం పదివేలు ఖర్చవుతుంది. ఇవిగాక ఈ వ్యాధి వల్ల కలిగే దుష్ప్రబావాలతో గుండె పోటు, కిడ్నీ, కంటికి సంబంధించిన వ్యాధులకు గురైతే అదనపు వ్యయం తప్పదు.

ప్రతి చిన్న విషయానికి ఒత్తిడికి లోనుకావద్దు ..



సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధి ఇది. క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం ,మానసిక ఒత్తిళ్లతో ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్టుగా మనిషి ఒంట్లో చేరి, ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తుంది. వైద్యుల సలహాలు పాటిస్తూ జీవనశైలి మార్చుకోవాలి.

డాక్టర్ శ్రీనివాసరావు సిద్దూరి, ఎండ్రోక్రైనాలజిస్టు, శ్రీనిధి హాస్పిటల్

దీర్ఘకాలిక వ్యాధి వస్తే జీవితాంతం ఉంటుంది



మధుమేహం వ్యాధి ఒక్కసారి వస్తే జీవితాంతం ఉంటుంది. ట్రీట్మెంట్‌లో రోగి అతని కుటుంబ సభ్యులు భాగస్వామి కావాలి. జబ్బు లక్షణాలు, ప్రభావాల గురించి అవగాహన పెంచుకొని జబ్బును సరిగా అదుపులో పెట్టుకోవాలి. సరైన వ్యాయామము, ఆహార నియమాలు వైద్యులు ఇచ్చే సలహాలు, మందులు వాడాలి.

డాక్టర్ వెంకటరెడ్డి ఫిజిషియన్, సిటీ హాస్పిటల్ కరీంనగర్

వైద్యులను సంప్రదించాలి..

ఈ వ్యాధికి చిన్నా పెద్ద, ఆడ, మగ అనే బేధం ఉండదు. మాకేందుకు ఈ వ్యాధి వస్తుందన్న ధీమా సరికాదు. వ్యాధిని దాచుకోవడం కూడా మంచిది కాదు. వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి నిర్ధారణ క్రమం తప్పకుండా మందులు వాడాలి. ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేస్తూ నియంత్రించవచ్చు. పిల్లల విషయంలో పెద్దలు శ్రద్ధ తీసుకోవాలి. డాక్టర్ల సూచనలు తప్పక పాటించాలి.

డాక్టర్ పోలాస రాంకిరణ్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు

జీవనశైలి మార్పుతో డయాబెటీస్ చెక్..



ఇప్పుడు మధుమేహం వయసు.. పట్టణ పల్లె తేడా లేకుండా అంతటా విస్తరించింది. దీనికి కారణం మారిన జీవనశైలి, తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు ముఖ్య కారణాలు. వైద్యులు షుగర్ వల్ల దీర్ఘకాలిక నష్టాలు కలగకుండా రోగి బాధ్యతగా క్రమం తప్పకుండా తగు పరీక్షలు చేయించుకోవాలి. ప్రతి మూడు నెలలకు షుగర్, ఆరు నెలలకు హెచ్‌బీఏ వన్‌సి పరీక్ష, సంవత్సరానికి కంటి, ఈసీజీ పరీక్ష, కొలెస్ట్రాల్ ఇంకా పాదాల పరీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది.

డాక్టర్ రఘునందన్, ఎండీ. సీనియర్ ఫిజిషియన్

ఆరోగ్య నియమావళి అవసరం..



ఆరోగ్య, ఆహార క్రమశిక్షణ లేనివాలో డయాబెటీస్ లక్షణాలు మొదలవుతాయి. మాన సిక ఒత్తిడికి , జంక్‌ఫుడ్, కనీస వ్యాయమ నియమాలు పాటించక చాలా మంది ఈ వ్యాధి బారినపడుతున్నారు. వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ఇతర అవయవాల పై కూడా ప్రభావం చూపుతోంది.

డాక్టర్ జి.సురేష్, ఫిజిషియన్, సన్‌రైజ్ హాస్పిటల్

జిల్లాలో 33వేల431 మంది చికిత్స



కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులలో 33వేల 431 మంది మధుమేహ చికిత్స తీసుకుంటున్నారు. మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లతో షుగర్ వస్తుంది. 30సంవత్సరాలు దాటిన 14శాతం మంది డయాబెటిక్ బారిన పడుతున్నారు. లైఫ్‌స్టైల్ మార్చుకోవాలి. ఫ్యామిలీ హిస్టరీలో ఎవరికైనా ఉంటే అది వారి పిల్లలకు వచ్చే అవకాశం ఉంది. చిరుధాన్యాల వల్ల షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు, జంక్‌ఫుడ్ తినవద్దు. వైద్యుల సలహాలు పాటించాలి.

డాక్టర్ లలితాదేవి,
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆగం చేస్తరు

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



నవతెలంగాణ - గంగాధర

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఆగం చేస్తరని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ విమర్శించారు. గంగాధర మండలం కురిక్యాల శుభమస్తు ఫంక్షన్ హాల్లో గంగాధర, బోయినపల్లి మండలాల బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎంపీపీలు శ్రీరామ్ మధుకర్, పర్లపల్లి వేణుగోపాల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు వెలిచాల తిరుమలరావు, దూలం బాలగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన మేయర్



సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న మేయర్ సునీల్‌రావు

నవతెలంగాణ - కరీంనగర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ నెల 17న ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. నగరంలో సోమవారం మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి సభా ఏర్పాట్లను పరిశీలించారు. సభ నిర్వహించబోయే ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌తో పాటు శాతవాహన యూనివర్సిటీలో హెలిప్యాడ్ గ్రౌండ్‌ను తనిఖీ చేసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఎపిక్ కార్డులు త్వరగా పంపిణీ చేయాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ - కరీంనగర్

జిల్లాలో ఇంకా పంపిణీ చేయకుండా మిగిలి ఉన్న ఎపిక్ కార్డులను త్వరగా పంపిణీ చేయాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో ఎపిక్ కార్డుల పంపిణీపై పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో ఎపిక్ కార్డులు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పంపిణీ చేయాలని పోస్టల్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, కరీంనగర్ పోస్టల్ సూపరింటెండెంట్ శివాజీ, హాస్టల్ సూపరింటెండెంట్ సునీల్ కుమార్, పోస్ట్మాస్టర్ పవన్ కుమార్, కాశీ చరణ్, తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పండగ.. ఉపాధి దండిగా

- ఎన్నికల వేళ పలు రంగాల వారికి ఉపాధి
- కొత్త హంగులతో ప్రచార రథాలు
- తక్కువ సమయంలో ఎక్కువ ప్రచారానికి ఏర్పాట్లు
- ఖర్చుకు వెనుకాడని ప్రధాన పార్టీల అభ్యర్థులు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికల పండగ వేళ పలువురికి ఉపాధి లభిస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. ఖర్చుకు వెనుకాడటం లేదు. ఇప్పటికే ప్రచార హోరు మొదలైంది. ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికల్లో ఖర్చులు పెరిగి, పలు రంగాల వారికి ఉపాధి అవకాశాలు పెరిగాయి. పార్టీలు, అభ్యర్థులతో సంబంధం లేకుండా కేవలం జీవనం కోసం పనులు చేసే వారికి 'ఎన్నికల ఉపాధి' దండిగానే లభిస్తోంది.

కళాకారుల సందడి..

అభ్యర్థుల ప్రచారం జానపద కళాకారుల బృందం సందడితో సరికొత్త శోభను సంతరించుకుంటోంది. ఊరూరా తిరుగుతూ పాటలు, మాటలతో సందడి చేసి, రోజు వారీగా ఉపాధి పొందుతున్నారు. గాయకులతో పాటలు పాడించి, సీడీలను రూపొందిస్తున్నారు. దీనికి గాను వారికి కొంత పైకం ముట్టజెప్పుతున్నారు.

విందు.. పసందు ..

ఉపాధి ప్రచారానికి వచ్చే వారికి ఉదయం అల్పాహారం, టీ మధ్యాహ్నం, రాత్రి భోజనం వసతి కల్పిస్తున్నారు. మగవారికి ఐతే రాత్రికి ముక్క సుక్క పక్కాగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. లేకుంటే తెల్లారి వేరే పార్టీ ప్రచారానికి వెళ్ళే అవకాశం ఉంటుందని అన్ని సక్కగా అందేలా చూసుకుంటున్నారు.

వ్యక్తికి అల్పాహారానికి రూ.25 నుంచి 30, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి రూ.120 నుంచి 140 వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో వ్యక్తికి రోజుకు రూ.170కి పైగా ఖర్చు చేస్తున్నారు. వంట చేసే వారితో పాటు కూలీలు, క్యాటరింగ్ సేవలకు భారీ డిమాండ్ పెరిగింది. వీటిలో వినియోగించే పేపర్ ప్లేట్ల తయారీ దారులకు సైతం ఉపాధి పెరిగింది. వైన్ షాప్‌ల వారి గిరాకి లెక్కేలేదు.

వీడియోగ్రాఫర్లకు చేతి నిండా పని ..

అభ్యర్థుల ప్రచార చిత్రాలు, వీడియోలు తీసేందుకు ఫొటో, వీడియోగ్రాఫర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఒక్కో ఫొటోగ్రాఫర్ రూ.20 వేల నుంచి 30 వేలు, వీడియోగ్రాఫర్‌కు రూ.50 వేల వరకు ఛార్జీలు తీసుకుంటున్నారు.

టెంట్‌హౌజ్, కుర్చీలు..

టెంట్‌హౌజ్ యజమానులు కుర్చీకి రూ.10, టెంట్ సైజును బట్టి రూ.1000 నుంచి రూ.3000 వరకు వసూలు చేస్తున్నారు. స్టేజీ నిర్మాణం రూ.2000 నుంచి 6000, భోజనం కోసం ఉపయోగించే వంటపాత్రల ఒక కిలోకు రూ.20 చొప్పున లెక్కిస్తారు. గ్రీన్‌మ్యాట్, సైడ్‌వాల్స్‌కు ఒక్కోదానికి రూ.200 నుంచి 300 వరకు తీసుకుంటున్నారు.

కరపత్రాల ముద్రణ, ఫ్లెక్సీల తయారీ..

కరపత్రాలు, ఫ్లెక్సీల దుకాణాలు కళకళ లాడుతున్నాయి. ఒక్కో అభ్యర్థికి వేలాదిగా కరపత్రాలు, ఫ్లెక్సీలు అవసరం. ఒక్కో కరపత్రానికి రూ.3 నుంచి 5, ఫ్లెక్సీకి సైజును బట్టి రూ.200 నుంచి రూ.వేలలో ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన అభ్యర్థికి రూ.లక్షల్లో ఖర్చు కానుంది.

పూలకు గిరాకీ..

ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చే అభ్యర్థులు, ప్రధాన నాయకులను స్వాగతం చెప్పే క్రమంలో స్థానిక నాయకులు పూలు, పూలదండలతో సన్మానిస్తున్నారు. పూల వ్యాపారులకు ఉపాధి లభిస్తోంది. చామంతి కిలోకు రూ.100 నుంచి 150, గులాబీ కిలో ధర రూ.300 వరకు లభిస్తున్నాయి. మల్లెపూలు రూ.400 నుంచి 500, బంతిపూలు కిలో రూ.50 వరకు ధర ఉంది. ఒక వార్డులోనే పూలకోసం రూ. 2 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

కూలీలకు డిమాండ్...

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కూలీలతో ప్రచారం చేపడుతున్నారు. పట్టణాల్లో రోజుకు రూ.500 నుంచి 600 వరకు తీసు కుంటున్నారు. పల్లెల్లో రూ.300 వరకు డిమాండ్ చేస్తున్నారు. బతుకమ్మ, బోనాలతో ప్రచారం చేయడానికి మంచి డిమాండ్ ఉంది.

ప్రచార రథాలకు.. వాహనాలకు...

జిల్లాలో అభ్యర్థుల ప్రచార వాహనాలకు మూడు వైపుల ఫ్లెక్సీలు, లోపల డీజే ఏర్పాటు చేస్తున్నారు. వాహనదారులు, డీజేలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో వాహనానికి రోజుకు రూ.4,000 నుంచి రూ.6,000 వరకు ఖర్చు చేస్తున్నారు. అభ్యర్థి వెంట 5 నుంచి 10 వరకు వాహనాలు వినియోగిస్తున్నారు. ఇలా ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు భారీగా ఖర్చులు చేస్తున్నారు. ఎన్నికలు ఎల్లవేళలా ఉంటే తమకు ఉపాధి దండిగా లభిస్తుందని వ్యాపారులు, కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్:కాంగ్రెస్ పార్టీకి చెందిన 37వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమల్ల శ్రీనివాస్(కోర్టు శ్రీను) సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ పార్థివ దేహానికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి, వివిద పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మెట్‌పల్లి:మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన ప్రదీప్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. కొద్దిరోజుల క్రితమే బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీపై పేదలకు నమ్మకం కోల్పోయిందని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేం దర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ టి.అంజిరెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్, అంజిరెడ్డి, కాను కట్టు శేఖర్, బారాజు, నగేష్, నర్సరెడ్డి, హన్మాండ్లు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడి రాజీనామా

నవతెలంగాణ-కథలాపూర్

జగిత్యాల జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు బద్దంకిషన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసినట్టు తెలిపారు. బిజెపిలో 30 ఏండ్లుగా పని చేస్తున్నానని, సీనియర్లను గుర్తించడం లేదని, అందుకే రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్ సతీష్ గణేష్



పరిశీలిస్తున్న అబ్జర్వర్ సతీష్ గణేశ్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మల్యాల, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కరీంనగర్ జిల్లా పోలీస్ అబ్జర్వర్ సతీష్ గణేష్ సోమవారం పరిశీలించారు. వారికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు, బార్డర్ చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం మొదలగు వాటి స్వాధీనం, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలు వివరించారు. పాత నేరస్తులను, ఎన్నికల సమయంలో గొడవలను సృష్టించిన వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారనే అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. వారి వెంట డీఎస్పీ వెంకటస్వామి, మల్యాల సీఐ కోటేశ్వరరావు, ఎస్సైలు అశోక్, వెంకట్రావు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

వృద్ధాశ్రమానికి రూ.15వేలు అందజేత

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివనగర్ కాలనీలో ఉన్న శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి పలువురు దాతలు ఆర్థిక సాయం సోమవారం అందజేశారని ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన గోవర్ధన రాములు జ్ఞాపకార్థం వారి సతీమణి రిటైర్డ్ ప్రభుత్వ హాస్పిటల్ నర్సు నాగమణి రూ.10 వేలు విలువ గల బియ్యం బస్తాలు, నూనె, పప్పులు అందజేశారు. అలాగే కృష్ణానగర్‌కు చెందిన వ్యాపారి దారం రవీందర్ సతీమణి సుఖదారాణి జ్ఞాపకార్థ రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎల్లా గంగరాజం, నిర్వహణ కార్యదర్శి కనక తార, డాక్టర్ గోవర్ధన సురేష్ కుమార్, బాపురెడ్డి, సత్తయ్య, సుదర్శన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని రాములపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖరరావు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్,ఇస్లావత్ రవి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అమ్మిరిశెట్టి లక్ష్మీ నారాయణ, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీకి గొల్ల కుర్మలు ఓటు వేయొద్దు

యాదవ సంఘం అధ్యక్షుడు మల్లయ్య

నవతెలంగాణ-మేడిపల్లి

బీజేపీకి గొల్లకుర్మలు ఓటు వేయొద్దని యాదవ సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. వేములవాడ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా తుల ఉమను ప్రకటించి, ప్రచారం చేసుకోమని చెప్పి, తీరా నామినేషన్ కోసం వేలాది మందితో తరలివచ్చి నామినేషన్ వేసే సమయానికి బీ ఫారం ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ భీమరం మండల అధ్యక్షుడు రెబ్బస్ మల్లయ్య, తాలూకా గంగారాం. ప్రధాన కార్యదర్శి. బొడ్డు బక్కన్న, ఉపాధ్యక్షుడు దండిగేపు మోహన్, పంచాయతీ రాజేశం, జల మల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

నవతెలంగాణ -కొడిమ్యాల

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో ముఖ్య సమా వేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పునుగోటి కృష్ణారావు, పునుగోటి ప్రశాంతి, మేనేని రాజ నర్సింగారావు, మేనేని స్వర్ణలత నరేందర్ రెడ్డి, పోలు రాజేందర్, పర్లపల్లి ప్రసాద్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్, రాజేశం, లింగగౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బాలో జువ్వాడి సతీమణి ప్రచారం



ప్రచారం చేస్తున్న నర్సింగరావు సతీమణి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా గ్రామంలో సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు సతీమణి రజిని ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, జానశంకర్, లక్కిడి నర్సక్క, విజయ్, వెంకట్‌రెడ్డి, జెసిబి శంకర్, దుద్దుల లింగం, కంఠం ప్రభాకర్ పాల్గొన్నారు.

ముదిరాజ్ జిల్లా అధ్యక్షురాలిగా కళ్యాణి



నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల పట్టణానికి చెందిన రెంజర్ల కళ్యాణిని ముదిరాజ్ జిల్లా అధ్యక్షురాలిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బడుగుల లింగయ్య నియమించారు. సోమవారం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీకి కళ్యాణి కృతజ్ఞతలు తెలిపారు.

ఎలక్షన్‌పై ఉన్న దృష్టి.. ధాన్యం కొనుగోలుపై లేదు

- నాడు రోడ్డు ఎక్కిన రైతులు..
- నేడు దళారులను ఆశ్రయిస్తున్నా వైనం
- పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ చందుర్తి: ఎటు చూసినా ఎలక్షన్ మీటింగ్‌లు, ప్రచారాలు ఉన్నాయి. దీంతో అటు నాయకులు బిజీగా మారారు. ఇటు రైతులు కూడా బిజీగా మారారు. గ్రామాల్లో ఎదో ఒక పార్టీ అభ్యర్థులు సమావేశాలు పెట్టడంతో రైతులు కూడా ఆయా పార్టీల సమావేశాలలో బిజీగా ఉన్నారు. ఖరీఫ్ పంట కోతలు ప్రారంభమై ఇరవై రోజులు అవుతుంది. దీంతో రైతులు పండించిన వరి ధాన్యాన్ని అరా పెట్టడానికి కల్లాలు లేక పోవడంతో దళారులను ఆశ్రయిస్తున్నారు.


ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్న రైతులు


ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా చేస్తున్న రైతులు (ఫైల్)

రైతులు ఎలక్షన్‌లో బిజీ..

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో అభ్యర్థులు ఎప్పటి కప్పుడు సమావేశాలు పెట్టడంతో రైతులు అటు వైపు మొగ్గ చూపు తున్నారు. ప్రచారంలో కూడా పాల్గొంటున్నారు. కొనుగోలు కేంద్రా లు ప్రారంభం కాకపోవడంతో ఆకాశంలో మేఘాలు కమ్ము కోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జాప్యం చేయడంతో రైతులు నాడు రైతులు రోడ్డుపై బైఠా యించారు. ఇప్పుడు ఎలక్షన్ కారణంగా రైతులు ఎల క్షన్‌పై దృష్టి సారించి అభ్యర్థుల తరుపున ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీనంతటికీ కారణం సార్వత్రిక ఎన్నికలే కారణమని చెప్పవచ్చు.

బీజేపీ టికెట్ ఇచ్చి గుంజుకోవడం బాధాకరం

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కె తారక రామారావు
- బీఆర్ఎస్‌లో చేరిన తుల ఉమ



తుల ఉమకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

నవతెలంగాణ-సిరిసిల్ల: బీజేపీ తుల ఉమకు టికెట్ ఇచ్చి గుంజుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కె తారక రామారావు అన్నారు. బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షు రాలు, ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతున్న సీనియర్ నాయకురాలు తుల ఉమ సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ఆధ్వర్యంలో ముఖ్య అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడు తూ బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని బిల్డప్ ఇచ్చిన బీజేపీ, తెలంగాణ ఉద్యమ కాలం నాటినుంచి సీనియర్ మహిళా నాయకురాలుగా, నాడు సీఎం కేసీఆర్ నాయ కత్వంలో కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్య క్షురాలిగా పనిచేశారు. తెలంగాణ ఆడ బిడ్డగా బీఆర్ఎస్ ఇంటిబిడ్డగా తన సేవ లందించిన తుల ఉమక్కకు బీజేపీ ఇటు వంటి అవ మానం జరగడం బాధగా ఉందని కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ సూచన మేరకు స్వ యంగా తనే ఉమక్కకు ఫోన్ చేసి ఆహ్వా నించిన.. మా ఇంటి ఆడబిడ్డగా గులాబీ గూటికి తిరిగి చేరుకోవడం సంతో షంగా ఉందన్నారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికోసం అక్క సేవలు అవసరం అన్నారు. గతంలో కూడా రాష్ట్ర పార్టీ ప్రధాన కార్య దర్శిగా, మహిళా విభాగం అధ్యక్షురాలిగా మహిళా భ్యున్నతి కోసం కృషిచేసిన తుల ఉమక్కకు పార్టీలోకి స్వాగతం పలుకుతున్నట్లు మంత్రి కేటీఆర్ అన్నారు.

కొనసాగిస్తున్న నిరుద్యోగ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ-చందుర్తి: వేములవాడకు చెందిన నిరుద్యోగ యువకుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రచారం ప్రారంభించాడు. వేములవాడకు చెందిన పుప్పాల మోహన్ పీహెచ్‌డీ, ఎంపీల్ చేసినా ఫలితం లేకపోయింది. దీంతో అప్పు తెచ్చి ఆటో కొనుగోలు చేసి కూరగాయలు విక్రయిస్తున్నాడు. ఈ క్రమలో ఆదివారం రాత్రి అనంతపల్లిలో తన ఆటోలో కూర గాయలు విక్రయించడానికి వచ్చాడు. తన వాహనానికి వేముల వాడ ఎమ్మెల్యే అభ్యరిగా పుప్పాల మెహన్ అని బ్యానర్ తగిలించు కొని వచ్చాడు. ఆయన మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరుకో ఉద్యోగం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని మండిపడ్డాడు. బీఆర్ఎస్‌కు ఓటు వేయవద్దని పిలుపునిచ్చాడు.

ఘనంగా దీపావళి వేడుకలు

నవ తెలంగాణ చందుర్తి:


బాణాసంచా కాలుస్తున్న మహిళలు

మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మహిళలు ఇంటి ఎదుట దీపాలు వెలిగించి బాణ సంచా పేల్చుతూ శుభాకాంక్షలు తెలువుకున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-చందుర్తి:


ప్రచారం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కిష్టంపేట గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింత పంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ లింగారెడ్డి, అంచ రంగారెడ్డి, శ్రీహరిరెడ్డి, గ్రామశాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యదర్శిగా కృష్ణాకర్

నవతెలంగాణ-చందుర్తి:



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర గెజిటెడ్ అధ్యాపక సంఘం సంయుక్త కార్యదర్శిగా కృష్ణాకర్‌ను నియ మించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యాపక బృందానికి కృష్ణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

నవతెలంగాణ-సిరిసిల్లటౌన్:


నామినేషన్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు జగదీష్ సొన్‌కర్ ఆధ్వర్యంలో సోమవారం పూర్తి అయింది. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందరి అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని సిరిసిల్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 20 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని వేములవాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ తెలిపారు. వేములవాడలో స్వతంత్ర అభ్యర్థి రవీందర్ రెడ్డి, రిజిస్టర్డ్ విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గుగులోతు రవి నామి నేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 15వరకు ఉన్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-వీర్నపల్లి: వీర్నపల్లి మండలం కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్వర్యంలో బీఅర్ఎస్ మండల నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు హాజరై భారీ మెజార్టీతో కేటీఆర్‌ను సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లేశం, జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత మేల్కోవాలి..

- కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్‌రెడ్డి


కాంగ్రెస్‌లో చేరిన వారితో కేకే మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: యువత మేల్కోవాలని రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో సోమ వారం కాంగ్రెస్ పార్టీలో యువకులు భారీ సంఖ్యలో చేరారు. వారిని ఉద్దేశించి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఈ ఎన్నికలలో మేల్కోకపోతే మళ్లీ ఐదు సంవత్సరాలు యువకులకు ఎలాంటి ఫీజు రియంబర్స్‌మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇవ్వదన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వదని తెలిపారు. ఇప్పటికైనా యువత మేల్కొన్ని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనకు విజయం అందించాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు దేవయ్య, యుసుఫ్, ఎస్.కే గఫార్, గనగోని శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఈనెల 5న అనారో గ్యంతో బెస్త ఎల్లం మృతిచెందగా ఆ కుటుంబాన్ని ఎల్లారెడ్డిపేట ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సోమవారం పరామర్శించి ఆ కుటుంబాన్ని 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని వారిలో మనోధైర్యాన్ని నింపారు.

స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక


తోట ఆగయ్యను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు మాధ ఉదయ్ కుమార్, సలహాదారులు ఎండీ ఫేరోజ్, ముద్రకోల దేవరాజు, ఎండీ అఫ్రోజ్, మామిడి రాజశేఖర్‌ల అధ్యక్షతన 35 మంది సభ్యులతో కూడిన క్లబ్ నుంచి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ఎండీ ఆసీఫ్, ఉపాధ్యక్షులుగా జాగిరి హరిప్రసాద్‌గౌడ్, కొడిమ్యాల సాయిరామకృష్ణ, మొడ్సు అజయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులుగా ఎండీ రిజ్వాన్, ఎర్రవెల్లి వంశీ, ఎండి అస్లామ్, తుడుము అజిత్, మిర్యాలకర్ నాగరాజు, ఎండీ సమీర్, కార్యవర్గ సభ్యులుగా మద్దుల నవీన్‌రెడ్డి, మొడ్సు విజయ్‌రెడ్డి, దేశ్‌పాండి సాయి, మస్కురి మహేష్, మంగు రపు వెంకటేష్, బంధారపు ప్రణయ్‌రెడ్డి, ఎండీ షారుఖ్, కూర అవినాష్, పారిపెల్లి భాస్కర్, విష్ణు పాటిల్, సయ్యద్ అన్సార్, ఇమ్రాన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం క్లబ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జాతీయ సేవాపథకం, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 21వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించారు. జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి, రచయిత వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు ప్రజాసమస్యలే ఇతివృత్తంగా కవిత్వం రచించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్‌గీత, చిలువ ప్రవళిక, కొడిముంజ సాగర్, ఆగోలం గౌతమి పాల్గొన్నారు.

నవతెలంగాణ
పెద్దపల్లి
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

రామగుండంలో ఎగిరేది గులాబీ జెండానే

▸ రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం జనగామ 9వ డివిజన్‌కు చెందిన గ్రామంలోని యువకులు అర్కటి శ్రీనివాస్, గుమ్ముల నరేష్, సిద్ద సదన్, మారం రమేష్, మాకం పద్మ, మేకల శ్రీనివాస్, భీమ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పులి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జనగామ గ్రామ రాణా ప్రతాప్ యూత్ సభ్యులు, మల్లికార్జున్ దాతు రాజ బాబు, ఊదరి కనకయ్య, గంగోజు కూమారస్వామి,మేకల, రామ లింగు మేకల సంపత్, కుక్కల చంద్రమొగిలి, మల్లేపల్లి రాజంతో పాటుగా జనగామ గ్రామ యూత్ సభ్యులు పారిపెల్లి భాగ్యరాజు, అంజి, ఐత సాయిచరణ్, రామగిరి విశ్వతేజ, ఇరుగురాల నవీన్, సురిమల్ల సాయికిరణ్‌లు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ జనగామ కవిత సరోజినీ, జనగామ నర్సయ్య, తోకల రమేష్, జనగామ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ లేబర్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి గొర్రె రమేష్ సోమవారం తన ప్రచారాన్ని నిర్వహించారు. ఇందిరానగర్ చౌరస్తా, ఇందిరానగర్, సంజయ్ గాంధీ నగర్, శాంతినగర్, లూధర్ నగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ గుండం నియోజకవర్గంలో పార్టీల హోదాల పేరుతో ప్రజల ముందు కు వచ్చి వివిధ పద్ధతులలో ఓట్లు అడుగుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న కోరుకంటి చందర్ గాని, ఒకసారి చైర్మన్‌గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న సోమారపు సత్యనారాయణ గానీ, మూడు సార్లు పోటీ చేసిన ఓడిపోయిన మక్కాన్‌సింగ్ గానీ ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి అభి వృద్ధి చేయ లేదని అన్నారు. కార్యక్రమంలో చలిగంటి ఓదెలు, రామ చంద్రయ్య, అఖిల్ వర్మ, జక్కం కవిత, పొన్నం రజిత, శలిగంటి ఓదెలు, ఉప్పులేటి హనుమంతులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి


తనిఖీ చేస్తున్న రామగుండం సీపీ

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల పరిసరాలు భద్రత దృష్ట్యా పూర్తి పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. సోమవారం రామ గుండం రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించి, ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణ తీరు, లాగ్ బుక్ తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ జే.అరుణశ్రీ, ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు, రామగుండం సీఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ శరణ్య, ఎఆర్‌వోలు, సంబంధిత అధికారులున్నారు.

నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ -పెద్దపల్లి
పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పకడ్బందీగా చేపట్టాలని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి దాఖలు అయిన నామినేషన్లను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత గల నామినేషన్ వివరాలు తెలియజేయాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, తహసీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ

▸ రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ



మాట్లాడుతున్న రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ

నవతెలంగాణ-గోదావరిఖని:
3 నుంచి 10వ తేదీ వరకు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను స్క్రూటినీ నిర్వహించినట్లు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. అరుణశ్రీ తెలిపారు. సోమవారం రామగుండం ఆర్‌వో కార్యాలయంలో నిర్వహించిన నామినేషన్ దరఖాస్తుల స్క్రూటీని కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలన అధికారి, రిటర్నింగ్ అధికారి, ఏఆర్‌వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి జే. అరుణశ్రీ మాట్లాడుతూ స్వ తంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖా స్తుల పరిశీలనలో ఫామ్‌ఏ, ఫామ్‌బీ, ఫామ్26 డిపాజిట్, బ్యాంక్ అకౌం ట్, ఫోటో కాపీ, ఇతర అంశాలపై వివరణ ఇస్తూ నామినేషన్ దరఖాస్తు ఆమో దం, తిరస్కరణ తీరును అభ్యర్థులకు ప్రత్య క్షంగా తెలియజేయడం జరిగింద న్నారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో నవంబర్ 10 నాటికి మొత్తం 31 అభ్యర్థులకు గాను 51 నామినేషన్ దరఖాస్తులు స్వీకరిం చడం జరిగిందని, ఇందులో దరఖా స్తుల స్క్రూటినీ అనంతరం మొత్తం 31 అభ్యర్థులకు గాను,ఐదుగురు తిరస్కరించ బడి,26 మందికి ఆమోదం, మొత్తం 51నామినేషన్ దరఖా స్తులకు సంబంధించి 6 దరఖాస్తులు తిరస్కరించబడి, మిగిలిన 45 దరఖాస్తులు ఆమోదం పొందినట్లు, వాటి వివరాలను అభ్యర్థుల సమావేశంలో వెల్లడించడం జరిగిందన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఆధ్వర్యంలో సోమవారం రామగుండం నియోజవర్గ పరిధిలోని స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్, సేక్రేడ్ హార్ట్ స్కూల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లోని లోపలి, బయటి గోడలపై ఉన్న స్కూల్ సంబంధిత పెయింటింగ్ చిత్రాలను పరిశీలించి, ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అవి కనబడకుండా కవర్ చేయవలసిందిగా ఆదేశించారు. ఎన్నికల పోలింగ్ సంబంధించి ఈ స్కూళ్ళ పరిధిలో 6కు పైగా పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటిని పరిశీలించి, ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు మెడికల్ క్యాంప్, పార్కింగ్, భద్రత తదితర అంశాల ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఓడిపోతామనే భయంతోనే ప్రకటనలపై ఒత్తిడి

జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్

నవతెలంగాణ-జూలపల్లి
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పదేండ్ల అహంకారం పోవాలి..కాంగ్రెస్ రావాలి అని విషయంపై వైరల్ ప్రకటనలు చూసి బీఆర్ఎస్ నేతలు ఓడిపోతారని భయంతో ఆ ప్రకటననను ఆపివేయాలని ఈసీ పై ఒత్తిడి తెచ్చారని జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కల్వల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోతామనే భయం బీఆర్ఎస్ నేతల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మనుమండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే జనరేటర్లు పెట్టుకోవాల్సిందే

మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఇంట్లో జనరేటర్లు పెట్టుకోవాల్సి వస్తుందని మంథని జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంతోషకర వాతావరణాన్ని కాంగ్రెస్ ఓర్వలేకపోతుందని అన్నారు. ముత్తారం మండలం దరియాపూర్, హరిపురం, పోతారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో పది గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి అధికార ంలోకి వచ్చిన కాంగ్రెస్ కేవలం ఐదు గంటలు కూడా సక్రమంగా ఇవ్వడంలేదని అ న్నారు. కాంగ్రెస్ తెలం గాణలో అధికారంలోకి వస్తే కర్ణాటక తరహాలోనే గోస పడుతామని అన్నారు. కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్ పాల్గొన్నారు.

నోట్‌బుక్కులు,స్వీట్ల పంపిణీ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:



ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యూ కేషనల్ సొసైటీ వార్షికోత్సవ వేడుకలు సోమవారం స్థానిక ఇందిరమ్మ కాలనీ, పీకే రామ య్య క్యాంపులోని ట్రస్ట్ ఆవ రణంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. అదే విధంగా ముందస్తు బాలల దినో త్సవం వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలను, నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి స్వప్న మహేష్, ట్రస్ట్ సభ్యులు ఆముదాల శ్రీనివాస్, గాజుల సతీష్, కష్ణకుమారి, విజయ, అరుణ స్థానికులు బాలలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్న పని చేయడమే తన పని

బీఆర్ఎస్ పార్టీ రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
ప్రజలు కోరుకున్న పని చేయడమే తన పని అని బీఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాదనుకున్న మెడికల్ కళాశాల, ఐటీ ఇండస్ట్రీయల్ పార్క్, మాతంగి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్న కాలం నుంచి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సింగరేణి, ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి, అసాధ్యమని ఆశలు వదిలేసుకున్న ఖుర్జ్ కమ్మీ భూములకు పట్టాలు సాధించానని, ప్రజలు ఏమి కోరుకుంటారో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడమే తన మ్యానిఫెస్టో అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టడానికి రైతాంగం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మాదాసు రామమూర్తి, తానిపర్తి గోపాలరావు, జేవి రాజు, అచ్చ వేణు, రాజేశం, దాసరి ఎల్లయ్య, తదితరులున్నారు

నవతెలంగాణ 7
పెద్దపల్లి
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

రామగుండంను చీకటి చేయాలని బీఆర్ఎస్ కుట్రలు

▸ రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
బీపవర్ ప్లాంట్‌ను మూసివేసి రామగుండం ప్రాంతాన్ని చీకటి మయం చేయాలని బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 20,21,22 డివిజన్‌లలో ఆయన సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగుపడాలి, దోపిడి జరుగవద్దు, ప్రశ్నించేవారు ఉండాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చేతకాని తనంతో ఈ ప్రాంతం అభివృద్ధి కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆటో డ్రైవర్లను కార్మికులుగా గుర్తించి వారికి ఇండ్లు ఇస్తామని, సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 10,000 ఆర్థికంగా ఇస్తామని అన్నారు. ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రామగుండంలో పుట్టిన బిడ్డగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని పోరాటం చేస్తున్న నాకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మక్కాన్‌సింగ్

దాసరి మనోహర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
బీఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మద్దతుగా జిల్లా జాగృతి అధ్యక్షుడు పెంట రాజేశ్ సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. చిన్నకల్వల, నారాయణపూర్, కందనూరి పల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూరం ప్రేం చందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గుడుగుల సతీష్, పన్నాల తిరుపతిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న పెంట రాజేష్

అవినీతి పాలన అంతం కాంగ్రెస్‌తోనే సాధ్యం

పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం దుబ్బపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం,రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రమంతటా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. దుబ్బపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.


మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న విజయరమణారావు

సంక్షేమ పథకాల ఘనత కాంగ్రెస్‌దే

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్ (ఎలిగేడు)
పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను,కాంగ్రెస్ హామీలను ప్రజలందరికీ వివరించారు.కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి, హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఎలిగేడు మండలం, ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి, ధూలికట్ట గ్రామంలో ఎన్నికలప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న విజయరమణారావు

బీఆర్ఎస్‌లో చేరిక


కండువా కప్పి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం సీతంపేటకు చెందిన బీజేపీ సీనియర్ యూత్ నాయకుడు పాడి రాజశేకర్ ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు సోమవారం మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పప్పు చంద్రమౌళి, డైరెక్టర్ ఓదెలు, కన్నూరి ఓదెలు తదితరులున్నారు.

అండర్-14 ఫుట్‌బాల్ విజేతలు పెద్దపల్లి, కరీంనగర్ జట్లు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 బాల,బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ సోమవారం 8వ కాలనీ స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల నుంచి 140 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో పెద్దపల్లి జట్టు కరీంనగర్ జట్టుపై1-0 తేడాతో గెలుపొందగా, బాలికల జట్టు పెద్దపల్లి జట్టుపై కరీంనగర్ జట్టు విజయం సాధించారు. టోర్నమెంట్ విజేతగా నిలిచిన జట్లకు ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ హెచ్‌వోడీ నజీర్, సెస్టోబాల్ సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు ట్రోఫీలను అందజేశారు. క్రీడలతోపాటు చదువు కూడా అవసరమని నిత్యం సాధన వల్ల క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని వారు అన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వివిధ జిల్లా జట్ల నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి 17వ తెది వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నామని పెద్దపల్లి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రావు, సంతోష్ కుమార్, కరీంనగర్ సెక్రటరీ శ్రీనివాస్, పీఈటీలు శంకరయ్య, రవికుమార్, నక్క శ్రీనివాస్, సోమశేఖర్, చంద్రశేఖర్, సత్యనా రాయణ, జాఫర్, ముఖేష్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


ట్రోఫీలతో క్రీడాకారులు

బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధి లుర్థూ నగర్‌లోని 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి తమ పూర్తి మద్దతును ఆదివారం ప్రకటించారు. సుధాకర్‌రెడ్డి, జయ ప్రతాపరెడ్డి, జయ రాజ్, సుధీర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా 14వ డివిజన్‌కు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎన్నికల ఇన్‌చార్జ్ నారదాసు లక్ష్మణ్ రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి చిరునామా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందని గడపలేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బీఆర్ఎస్ నాయకులు చింతల సాయి, యశ్వంత్ రెడ్డి, వ్యాళ్ల హరీష్‌రెడ్డి, నారాయణదాసు మారుతి, చింతల సత్యనారాయణ రెడ్డి, తానిపర్తి గోపాలరావు, ముప్పిడి సత్యప్రసాద్, జక్కుల తిరుపతి, సింహాచలం రత్నాకర్, ఎంచర్ల మహేష్, దొమ్మేటి వాసు, పల్లె హరీష్‌రెడ్డి, దండు రవి, రాజయ్య, అనిల్, నరేష్, వంశీ, సురేష్, ప్రభాకర్ తదితరులున్నారు.

దివ్యాంగులకు కొండంత అండ కేసీఆర్

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
దివ్యాంగుల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తోందని, దివ్యాంగులకు అండగా నేనున్నానని భరోసా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పిస్తు న్నారని, దివ్యాంగులకు అన్నివిధాలుగా అపన్నహస్తం అందిస్తూ కొండంత అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని, ఎన్నికల్లో కేసీఆర్ ఋణం తీర్చుకునేలా కారు గుర్తుకు ఓటు వేసి రామగుండంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యుడు కోరుకంటి చందర్, రాష్ట్ర వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులను సమాజంలో గౌరవంగా బతికేలా వారి జీవితాల్లో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర వికలాంగుల సహకార కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ అందిస్తూ జీవితాల్లో వెలుగు నింపుతుంది సీఎం కేసీఆర్ అన్నారు.అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.


వికలాంగులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్యామ్ ప్రసాద్‌లాల్

నవతెలంగాణ-ఓదెల:
ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ పరిశీలించారు. రైతులు మద్దతు ధర పొందడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ రైతులతో, అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకొని, సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం లక్ష్మిరాజ్యం తల్లి భూదేవి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోమ వారం పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

8వ కాలనీలో నీటి సరాఫరాకి అంతరాయం

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
గోదావరిఖని ఇంటెక్ వెల్ వద్ద పైపుల మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా వారం రోజుల పాటు 8వ కాలనీలో నీటి సరాఫరాకి అంతరాయం ఏర్పడుతుందని ఆర్జీ-2 ఏరియా డీజీఎం (పర్సనల్) ఆండ్ అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రోజు విడిచి రోజు నీటి సరఫరా ఉంటున్నందున 8వ కాలనీ పోతన కాలనీ వాసులు పై విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

సున్నితమైన నియోజకవర్గాలు, ప్రాంతాల గుర్తింపునకు ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ - కరీంనగర్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఎన్నికల వ్యయ సున్నితమైన నియోజకవర్గాలు, ప్రాంతాలను గుర్తించేందుకు జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా రెవెన్యూ శాఖతో పాటు పోలీస్, ఐటీ, జీఎస్టీ, బ్యాంకులకు చెందిన నిర్దేశిత అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ శాఖలకు చెందిన అధికారులు డిస్టిక్ ఇంటలిజెన్స్ కమిటీలో సభ్యులుగా ఉండి గత అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు చేసిన డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతలు సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక ఏర్పాటు చేయాలన్నారు. ఆ నివేదిక ఆధారంగానే జిల్లాలోని సున్నితమైన వ్యయ అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రాంతాలను ఎన్నికల సంఘం గుర్తించి తదనుగుణంగానే వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ.. ఎన్నికల పోల్ జరిగే వరకు ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేస్తూ ఉండాలన్నారు. గత ఎన్నికల్లో సమర్పించిన నివేదికలతో పాటు ప్రస్తుత సమాచారంతో పోల్చుతూ నివేదిక తయారు చేయాలన్నారు. ఎన్నికలు ముగిసే రోజు వరకు వ్యయాలపై నివేదికలు తయారు చేయడం నిరంతర ప్రక్రియ అని గుర్తించాలన్నారు. జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం, సమర్పించే నివేదిక ఆధారంగా ఎలక్షన్ కమిషన్ ఆయా ప్రాంతాలను ఎన్నికల వ్యయ సున్నిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందని, ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, ఏసీపీ సీసీఎస్ మాధవి, ఇన్‌కమ్ టాక్స్ అధికారి డి.సుబ్బారెడ్డి, జీఎస్టీ జాయింట్ కమిషనర్ సీహెచ్.రవికుమార్, లీడ్ బ్యాంకు అధికారి ఆంజనేయులు, ఇన్‌స్పెక్టర్ తిరుమల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హమాలీల పొట్ట కొడుతున్న పోరండ్ల సొసైటీ చైర్మన్

సీపీఐ(ఎం) మానకొండూరు జోన్ కార్యదర్శి సుంకరి సంపత్

నవతెలంగాణ - తిమ్మాపూర్

వడ్ల కొనుగోలు కేంద్రాలలో పోరండ్ల సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి స్థానికంగా ఉండే హమాలీల కూలి రేట్లు తగ్గిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని సీపీఐ(ఎం) మానకొండూరు జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. పోరండ్ల, తిమ్మాపూర్, మహాత్మనగర్ కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పోటీగా బీహార్ నుండి వలస కార్మికులను తీసుకొచ్చారన్నారు. స్థానిక హమాలీ కార్మికుల ఉపాధి దెబ్బకొట్టేలా సొసైటీ చైర్మన్ వ్యవహరిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి క్వింటాలకు 50 రూపాయలు జిల్లావ్యాప్తంగా అమలవుతున్నా పోరండ్ల సొసైటీ పరిధిలో క్వింటాల్‌కు 45 రూపాలు మాత్రమే అమలు చేస్తున్నారని వాపోయారు. ఈ సీజన్లో ఇప్పటికే 48 రూపాయలు అమలవుతున్నవి. జిల్లాలో ఇతర కొనుగోలు కేంద్రాలలో అమలవుతున్న రేట్లు ఈ సొసైటీ పరిధిలో అమలు చేయడం లేదన్నారు. ఈ రోజు ఉన్నటువంటి కూలిరేట్లను తగ్గిస్తూ తక్కువ ధరకే కూలీలు దొరుకుతున్నారని ఇతర రాష్ట్రాల నుండి పోటీ కార్మికులను హమాలీ కార్మికులపైకి ఉసిగొల్పితున్నాడని అన్నారు. జిల్లాలో ఏ కొనుగోలు కేంద్రంలో లేనటువంటి విధంగా అమలవుతున్న కూలీల తగ్గించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మికుల పక్షాన మాట్లాడుతున్న కార్మిక నాయకులపైకి రైతులను ఉసిగొల్పి ఘర్షణ సృష్టించి హమాలీ కార్మికుల కూలి తగ్గించే కుట్ర చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న కార్మికుల ఉపాధి లేకుండా చేసి ఇతర రాష్ట్ర కార్మికులకు అప్పచెప్పడమేనా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ విధానమని ప్రశ్నించారు. రైతుల పైన అంత ప్రేమ ఉంటే రైస్ మిల్లర్లు క్వింటాకు 4 నుండి 5 కిలోల కటింగ్ చేస్తుంటే రైతుల పక్షానఎందుకు మాట్లాడటం లేదున్నారు. కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు వెంటనే స్పందించి స్థానికంగా గ్రామాల్లో ఉన్న కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్మికుల నష్టం కలిగించే విధంగా చర్యలు చేస్తున్నటువంటి కొనుగోలు కేంద్ర నిర్వాహకుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నకార్మికులందరినీ ఐక్యం చేసి స్థానికులకే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ సమరశీలన నుండి పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్, జిల్లా హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పునూటి శ్రీనివాస్, తిమ్మాపూర్ హమాలీ సంఘం అధ్యక్షుడు మీస సంపత్, నాగరాజు, బుజ్జి ఐలయ్య, బాలయ్య, తిరుపతి, శ్రీనివాస్, ఆంజనేయులు, రవి, హనుమంతు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుంకరి సంపత్

నామినేషన్ల స్క్రూటీని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికార్యాలయంలో సోమవారం నామినేషన్ వేసిన అభ్యర్థుల సమక్షంలో నిర్వహించిన నియోజకవర్గ నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని పరిశీలించారు. నియోజకవర్గం లో ఎంతమంది అభ్యర్థులు నామినేషన్‌లు వేశారో ప్రతి సెట్‌ని క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ప్రతి అభ్యర్థి వివరాలని వివరించగా, పరిశీలించారు. మొత్తం నియోజకవర్గంలో 18 మంది నామినేషన్ దాఖలు చేయగా, 37 సెట్లకుగాను ఇందులో స్క్రూటినిలో ఇండిపెండెంట్ అభ్యర్థి లింగాల లచ్చయ్య నామినేషన్ తిరస్కరించారు. కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సిఆర్.ప్రసన్న, నియోజకవర్గ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ జక్కని నరేందర్, వివిధ రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.

డాక్టర్ రఘురామన్ ఆధ్వర్యంలో ఉచిత డయాబిటీక్ క్యాంప్‌నకు స్పందన



నవతెలంగాణ - కరీంనగర్

ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవరచుకుంటే మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని ప్రముఖ సీనియర్ ఫిజిషియన్ వైద్యుడు డాక్టర్ రఘురామన్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా సోమవారం ఆయన క్లినిక్‌లో ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిక్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామందికి తాము తీసుకునే ఆహారం వల్ల శరీరానికి జరిగే మేలు లేదా కీడు గురించి సరైన అవగాహన లేదన్నారు. శారీరక వ్యాయామం తగ్గిపోవడం సమస్యగా మారతోంది. మధుమేహ వ్యాధి చికిత్సలో అత్యంత కీలకమైన ఔషదం ఇన్సులిన్ కనుగోని నేటికి వంద సంవత్సరాలు అయ్యిందని తెలిపారు. క్యాంప్‌లో 110 మందికి స్క్రీనింగ్ చేసినట్లు తెలిపారు. వారికి మధుమేహ వ్యాధి పై అవగాహన కల్పించారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంటు కష్టాలే..

మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కొత్తపల్లి

కాంగ్రెస్‌కి ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని, కర్ణాటక పరిస్థితులే ఇక్కడ పునరావృతం అవుతాయని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ఢిల్లీకి వేసినట్టే అని అన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ లేదని, సీఎంగా కేసీఆర్ లేని తెలంగాణను ఊహించుకోలేమని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పిట్టల కరుణరవీందర్, సర్పంచ్ మంజులసమ్మయ్య, ఎంపీటీసీలు పట్టెం శారద, లక్ష్మినారాయణ, తిరుపతి నాయక్, నాయకులు జయ ప్రకాష్, పిల్లి మహేష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎస్పీఆర్ స్కూల్‌లో దీపావళి వేడుకలు



నవతెలంగాణ - భగత్‌నగర్ : కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలోని ఎస్పీఆర్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన నరకాసుర వధ నాటకం ఆకట్టుకుంది. రంగవల్లుల మధ్య వెలిగించిన దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు పాఠశాలలో టపాసులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలవారు ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ దీపావళి అని అన్నారు.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి : ఏసీపీ టి.కరుణాకర్‌రావు



నవతెలంగాణ - గంగాధర : శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరు సహకరించాలని ఏసీపీ టి.కరుణాకర్‌రావు అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంతోపాటు మధురానగర్ చౌరస్తా ప్రధాన కూడళ్లలో ఎస్సై అభిలాష్ ఆధ్వర్యంలో ఏసీపీ కరుణాకర్‌రావు, చొప్పదండి సీఐ రవీందర్, సీఐలు, ఎస్సైలు, పోలీసులు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. మండల కేంద్రం నుండి మధురానగర్ వరకు, చౌరస్తా కూడళ్లలో కవాతు నిర్వహించి పోలీసులు అంబేద్కర్ కూడలి వద్ద ఎన్నికల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

జమ్మికుంట, మానకొండూర్ ఠాణాల్లో సీపీ తనిఖీ



నవతెలంగాణ - జమ్మికుంట/ మానకొండూర్

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. సోమవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. నేరస్తులు, రౌడీషీటర్ల వివరాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బర్పటి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ఓటర్లకు శాంతియుత వాతావరణం, భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లను సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, జమ్మికుంట టౌన్ సీఐ బర్పటి రమేష్, మానకొండూరు ఎస్‌హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - కరీంనగర్ : హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను. నా ఓటును నోటుకు అమ్ముకోను. నా ఓటు నా ఆయుధం' అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపక చైర్మెన్ ధనపురి సాగర్ తెలిపారు. ఎన్నికలలో వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా నీతి నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్, సంస్థ సభ్యులు ముని గోపాల్, నక్క రాఘవేందర్, జిల్లా రమణ, కృష్ణకుమార్, రవితేజ పాల్గొన్నారు.

నవతెలంగాణ 9

రాజన్న సిరిసిల్ల

మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

దొరల పాలనకు చరమగీతం పడాలి



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-రుద్రంగి: దొరల పాలనకు చరమగీతం పాడి బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ బిడ్డ గోలి మోహన్‌నే గెలిపించాలని ఏనుగు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యం వస్తుందని అన్నారు. దొరల పాలనలో వేములవాడ నియోజకవర్గం వెనకబడిందని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటేసి డాక్టర్ గోలి మోహన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



చక్రపాణిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరిసిల్ల: బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి జన్మదిన వేడుకలను కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్‌తో పాటు ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ సోమవారం ఫోన్ చేసి చక్రపానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అరుణ, మున్సిపల్ అధ్యక్షురాలు కళ, టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, చీటి నర్సింగారావ్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసయ్య సన్మానించారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ ఉపేందర్



ఉపేందర్‌కు కండువా కప్పుతున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ-బోయినిపల్లి: మండలంలోని స్తంభంపల్లి ఎంపీటీసీ ఉపేందర్ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో దళితులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, నాయకులు నాగుల వంశీ పాల్గొన్నారు.

చిరుతపులి దాడిలో ఆవులు మృతి

నవతెలంగాణ-వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల తండ గ్రామంలో భూక్య మురళికి చెందిన ఆవులపై చిరుత పులి శనివారం రాత్రి దాడి చేయడంతో రెండు ఆవులు మృతి చెందాయి. దాదాపు 40 వేల రూపాయల వరకు నష్టపోయానని రైతు వాపోయారు. అటవీశాఖ అధికారులు సెక్షన్ ఆఫీసర్ రంజిత్ కుమార్ మృతిచెందిన అవులకు పంచనామా చేసి దహనం చేశారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ
- ఆసుపత్రి ఎదుట ఆందోళన

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్: కడుపు నొప్పి సమస్యతో బాధ పడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన చిలుక భీమయ్య (55) అనే వ్యక్తి కడుపు నొప్పి సమస్యతో బాధపడుతూ సిరిసిల్ల పట్టణంలోని ఓ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మూడు రోజుల క్రితం అడ్మిట్ అయ్యాడు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కడుపులో రంధ్రం పడిందని వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. వైద్యులు శనివారం ఆపరేషన్ చేశారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మృతుడి కుమారుడు వెళ్లి చూడగా భీమయ్యలో ఎలాంటి కదలిక లేకపోవడంతో వెంటనే ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. ఆస్పత్రి సిబ్బంది భీమయ్యను పరీక్షించిన అనంతరం మృతి చెందినట్లు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే భీమయ్య మృతి చెందాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. టౌన్ సీఐ సీఐ ఉపేందర్ బాధితులకు నచ్చ చెప్పి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తా

- ఏఐఎఫ్‌బీ అభ్యర్థి పత్తిపాక సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న పత్తిపాక సురేష్

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్: డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పత్తిపాక సురేష్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిరిసిల్ల నియోజకవర్గం లోని డ్రైవర్ వృత్తి చేపడుతున్న ప్రతి ఒక్కరు మంగళవారం జరిగే సమావేశంలో పాల్గొనాలని అన్నారు. సిరిసిల్లలో జరుగుతున్న 75 ఏళ్ల వలస రాజకీయాలకు చెక్ పెట్టాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పాత బస్టాండ్ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక పద్మ, పత్తిపాక శంకర్, కూరపాటి శ్రీధర్, బల్ల మహేష్, ప్రవీణ్, బాలు, నిఖిల్, ఉమా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డిఎస్పీ



స్థానికులలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ-వీర్నపల్లి: మండలంకేంద్రం తోపాటు గ్రామాలలో నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఉదయ్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాల, భద్రత చర్యల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు వినియెగించుకునేలా ధైర్యం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ నవత, పోలిస్ సిబ్బంది ఉన్నారు.

ప్రచారానికి వెళ్తూ ప్రమాదం

- మాజీ ఎంపీపీకి తీవ్రగాయాలు

నవతెలంగాణ-కోనరావుపేట: కోనరావుపేట మాజీ ఎంపీపీ మ్యాకల రజిని బీఆర్ఎస్ ప్రచారానికి వెళ్తూ ద్విచక్ర వాహనం నుంచి కిందపడి తీవ్ర గాయాలపాలైంది. మండలంలోని నిజామాబాద్‌లో ప్రచారం నిర్వహించేందుకు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా సుద్దాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద కిందపడింది. ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రజినీని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు చీటీ సంధ్య, చల్మెడ కూతురు నిహారిక, ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరుశరాములు, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

సెస్ ఉద్యోగిని సస్పెండ్ చేయాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిరిసిల్ల: సెస్‌లో అగ్ని ప్రమాదానికి కారణమైన ఉద్యోగిని సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్లలోని సెస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంపై సోమవారం కేకే మహేందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అవినీతి చిట్టా బయట పడుతుందనే అగ్ని ప్రమాద డ్రామా అని, రేపో మాపో విజిలెన్స్ అధికారుల ఆడిటింగ్ నేపథ్యంలో అగ్నిప్రమాదం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ అవినీతిని ప్రోత్సహిస్తున్నాడా? లేక అందులో భాగస్వామ్యమా? చెప్పాలన్నారు. అనేక ఏళ్లుగా ఇక్కడే సెస్ కార్యాలయంలో తిష్ట వేసిన ఓ ఉద్యోగి పనే అని, చైర్మన్ కు సంబంధం లేకుంటే ఆ ఉద్యోగిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ కేటీఆర్‌ను గెలిపిస్తే అవినీతి పేరుకుపోతుందని, సిరిసిల్ల ప్రజలను ఆగం జేసుడు ఖాయమని అన్నారు.

సెస్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

- పలు రికార్డులు దగ్ధం



సెస్ కార్యాలయంలో అంటుకుంటున్న మంటలు

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ కార్యాలయం(సెస్) భవనములో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. సెస్ భవనంలో మొదటి అంతస్థులోని ఓ గదిలో పూర్తిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో గదిలోని పలు రికార్డులు అగ్నికి అహుతి అయినట్లు సమాచారం. కాగా ప్రమాద ఘటనపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ ఎండీతో పాటు పాలకవర్గ సభ్యులు సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరుతున్న కంచర్ల గ్రామస్తులు

నవతెలంగాణ-వీర్నపల్లి: మండలంలోని కంచర్ల గ్రామస్తులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటలోని పార్టీ కార్యాలయంలో కంచర్ల గ్రామస్తులు 70 మందికి జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

కేటీఆర్‌కు మద్దతు తెలిపిన గిరిజనులు



మద్దతు తెలుపుతున్న తండా గిరిజనులు

నవతెలంగాణ-వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల తండా గిరిజన ప్రజలు సోమవారం జడ్పీటీసీ కళావతి-సురేష్‌నాయక్, మహిళ అధ్యక్షురాలు కళా తిరుపతినాయక్, బంజార సంఘం మండల అధ్యక్షుడు అధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ సేవ్యనాయక్, ఆయా గ్రామల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

c m y k

స్థానికుడు రవిశంకర్‌ను గెలిపించాలి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్


మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - రామడుగు

మండలంలోని షానగర్‌లో చొప్పదండి, రామడుగు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సౌమ్యుడు, స్థానికుడు రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. షానగర్‌కు చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ మామిడి తరుపతి, చిలుక రవిందర్, చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, నాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే సుంకె ఆరోపణలు

కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం


5జిజిడిపి13-

నవతెలంగాణ - గంగాధర

ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత, ఓటమి భయంతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తనపై ఆరోపణ చేస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నాడని టిపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆరోపించారు. గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలోనూ రైస్‌మిల్లర్లతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుమ్మక్కై, కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని కొండగట్టు అంజన్న సాక్షిగా, తన భార్య పిల్లల సాక్షిగా ప్రజలకు హామీనిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. సమావేశంలో నాయకులు పుల్కం నరసయ్య, పురుమళ్ళ మనోహర్, దుబ్బాసి బుజ్జయ్య, కోల రమేష్, నాయకులు గంగన్న, అంజయ్య, హనుమంతు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ..



నవతెలంగాణ - కరీంనగర్

బీజేపీలో తుల ఉమకు అన్యాయం జరిగిందని నిరసిస్తూ కరీంనగర్ విద్యానగర్‌లోని నవీన కురుమవాడలో కురుమ అఫీసియల్స్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ (కోపా) మహిళా అధ్యక్షురాలు సంద స్వప్న ఆధ్వర్యంలో కురుమ మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నిరసన తెలుపుతూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ అఫీసియల్స్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ కడారి అయిలన్న కురుమ, స్థానిక కార్పొరేటర్ కచ్చు రవి, కురుమ యువత జిల్లా అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, కెయైసియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెమ్మె మహేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో సంద స్వప్న, విద్యానగర్ అధ్యక్షురాలు ఎనుగుల రజిత, కడారి విజయ, కచ్చు కవిత, అప్పాల వాణి, ఈరల్ల కళావతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభాస్థలాన్ని పరిశీలించిన కౌశిక్‌రెడ్డి



నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 17న జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను సోమవారం ప్రభుత్వ విప్, హుజురాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్‌లు ఉన్నారు.

అర్చరీలో సిల్వర్ పతకం సాధించిన పెద్దపల్లి మధుహాసిని

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్‌లోని మంకమ్మతోటకు చెందిన పెద్దపల్లి మధుహాసిని పారమిత పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటూ తన తండ్రి పెద్దపల్లి అర్జున్ ప్రోత్సలంతో క్రీడా రంగంలో రాణిస్తుంది. ఇటీవల తొర్రూర్‌లో జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి 69వ ఆర్చరీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (ఎస్జీఎఫ్) అండర్-14 గర్ల్స్ అర్చరీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి మధు హాసిని కాంపౌండ్ విభాగంలో సిల్వర్ పతకం సాధించి నేషనల్ విభాగానికి ఎంపికైనట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు. మధు హాసిని ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ చదువు పట్ల ఆసక్తి కనబరుస్తుంది.

ఇల్లందకుంటలో బీఎస్పీ అభ్యర్థి ప్రశాంత్ గౌడ్ ప్రచారం

నవతెలంగాణ - ఇల్లందకుంట



బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పారీ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, పాతర్ల పెల్లి, మల్యాల, శ్రీరాములపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మంద రవీందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి వాసాల రామస్వామి, మిడిదొడ్డి స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

కవ్వంపల్లి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు



నవతెలంగాణ - మానకొండూర్

ఈ నెల 30న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా మానకొండూర్ బీఅర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల అధికారికి సమర్పించిన నామినేషన్ అఫిడవిట్ వివరాలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే రసమయి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రసమయి సమర్పించిన నామినేషన్ ఆమోదించబడిందని తెలిపారు. సోషల్ మీడియాలో రసమయిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటిసి శేఖర్‌గౌడ్, సర్పంచ్ దేవ సతీష్‌రెడ్డి, గంట మహిపాల్, రంజిత్ రావు, పిట్టల మధు, శ్యాంసన్ మురళి, నాగయ్య, శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

బీఎస్‌పీ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - గన్నేరువరం



మండలంలో 9ఏళ్ల పాలనలో ఇప్పటి వరకు సర్కారు దవాఖానా కట్టించడం చేతకాని పార్టీ బీఆర్ఎస్ అని బీఎస్పీ మానకొండూర్ అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, నాయకులు కొంపెల్లి పర్శరాం, బామాండ్ల ఎల్లయ్య, మాతంగి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ - సైదాపూర్

వెన్కేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్‌ను గెలిపించాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతు అభ్యర్థించారు. ఉపసర్పంచ్ కొత్త మధుసూదన్‌రెడ్డి, నాయకులు రవి, శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి ప్రచారం

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని కొత్తపెల్లి, మహాత్మానగర్, రామకృష్ణకాలనీలో మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని మల్లన పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ప్రచారం చేశారు. ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి మేడిపల్లి సత్యాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పద్మాకర్‌రెడ్డి, గన్ను సంతోష్‌రెడ్డి, జాడి రాజు, కట్టెకోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - గన్నేరువరం

మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సుధగోని సాయితేజ, జక్కన్నపెల్లి సత్తయ్య, కూన చంద్రశేఖర్, నూకల తిరుపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి సత్యరాజ్ వర్మ



నవతెలంగాణ - రామడుగు

రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తడగొండ సత్యరాజ్‌వర్మ బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.నరేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వాసాల శ్రీనివాస్, దుబ్బ నీరజ, పింగిలి రవీందర్‌రెడ్డి ఉన్నారు.

'విద్యా, వైద్య రంగాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట'

నవతెలంగాణ - గంగాధర :విద్యా, వైద్య రంగాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్ జేఏసీ చైర్మన్ చెన్నమల చైతన్య అన్నారు. గంగాధర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో సుంకె రవిశంకర్ కష్టపడి తనవంతు పాత్ర పోషించారని అన్నారు. ఆయనవెంట బీఆర్ఎస్, జేఏసీ నాయకులు శనిగరం అరుణ్ కుమార్, గడ్డమీద రాజశేఖర్, కుందేటి సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, ములుకల విజయ్, తదితరులు పాల్గొన్నారు.